అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 229. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.30.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## మినీ గురుకులాల్లో దరఖాస్తులకు ఆహ్వానం ..

తాడ్వాయి : అమృత్ తెలంగాణ: ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మినీ గురుకులాల నందు 2025-26 అకాడమిక్ ఇయర్ కు అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి, ములుగు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ టి.హరి సింగ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలోని జాకారం స్కూల్ నందు ఒకటవ తరగతి నందు 30 సీట్లు, రెండవ తరగతిలో 12, మూడో తరగతిలో 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. తాడ్వాయి మండలంలో బంధాల గ్రామపంచాయతీ పరిధిలో గల పోచాపూర్ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో ఐదు సీట్లు, నాలుగవ తరగతిలో ఐదు సీట్లు ఉన్నట్లు తెలిపారు.

వాజేడు మండలంలోని మినీ గురుకులం పాఠశాలలో ఒకటవ తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో 15 సీట్లు, నాలుగో తరగతిలో ఒక సీటు ఉందని తెలిపారు. అడ్మిషన్లు ఈ నెల 29 మే, 2025 నుండి, వచ్చేనెల జూన్ 6, 2025 తారీకు వరకు జరుగుతుందని తెలిపారు.

## స్కాలర్ షిప్పుల మంజూరు గడువు పొడిగింపు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 2024-25 సంవత్సరానికి స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం రాష్ట్రంలోని కళాశాలలు, విద్యార్థుల ఇ-పాస్ వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 31 నుంచి వచ్చే నెల 30 వరకు పొడిగించినట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పథకం కింద రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతి, ఆర్థికంగా వెనుకబడిన తరగతి , మైనారిటీలు, శారీరకంగా వికలాంగులైన విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే స్కాలర్‌షిప్‌లను అందిస్తుందని తెలిపారు. పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు, పంపిణీలో మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి, వెబ్‌సైట్:ttp://telanganaepass.cgg.gov.in (E-PASS PORTAL) అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద తాజా పునరుద్ధరణ స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం డేటాను ప్రారంభించడానికి, ప్రాసెస్ చేయడానికి ఈ వ్యవస్థకు కళాశాలలు, విద్యార్థుల నమోదు అవసరమని తెలిపారు.

# కోవర్టులే నన్ను ఓడించారు..




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నిజామాబాద్ ఎంపీ స్థానానికి 2019లో ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలోని కోవర్టులే తనను ఓడించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వారు తనకు వ్యతిరేకంగా పని చేశారంటూ ఆమె వాపోయారు. పార్టీకి సంబంధించి పలు విషయాలను పేర్కొంటూ కొద్ది రోజుల క్రితం ఆమె తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాసిన సంగతి విదితమే. అది బయటకు రావటంతో కవిత పార్టీ మారబోతున్నారు.. కొత్త పార్టీ పెడతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆమె పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన అన్న కేటీఆర్‌తోపాటు ఇతర నేతలపై ఆమె పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఓడిపోయిన సందర్భంలో ఆ జిల్లాలో తనకు ప్రొటోకాల్ ఉండాలనే ఉద్దేశంతో కేసీఆర్ తనకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారని తెలిపారు. ఈ వాస్తవాలు తెలియని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కోసం కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేసిన చరిత్ర తనకుందని వివరించారు.

కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిస్తే బీఆర్ఎస్ నేతలు ఎలాంటి కార్యాచరణ తీసుకున్నారంటూ కవిత ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేవలం ట్విట్టర్‌లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తుందా? అంటూ కేటీఆర్‌నుద్దేశించి ఆమె పరోక్షంగా ఎద్దేవా చేశారు. పార్టీ నాయకుల కాలేజీలపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లను పంపితే ఎవరైనా అడ్డుకున్నారా? అంటూ నిలదీశారు. 'బీఆర్ఎస్‌లో మీరు పెంచి పోషించిన ఎంపీలు ఏ పార్టీలోకి వెళ్లారు?' అని ప్రశ్నించారు. వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ సభ కేసీఆర్ వల్లే జయప్రదమైందని తెలిపారు. ప్రస్తుతమున్న వాళ్లు ఆయనకంటే పెద్ద నాయకులు కాదంటూ ఎద్దేవా చేశారు. 'నా తండ్రికి నేను లేఖ రాస్తే తప్పేముంది? ఆయనకు ఇప్పటి వరకూ వంద లేఖలు రాశాను. నేను మా నాన్నకు లెటర్ రాసిన ప్రతీసారి ఆయన దాన్ని చదివి, వెంటనే చింపేస్తారు. ఈసారి మాత్రం అది ఎలా లీకయిందో తెలియదు. దాన్ని ఎవరు లీక్ చేశారో తెలియాలి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తానెప్పుడూ పార్టీ లైన్ దాటి పని చేయలేదని స్పష్టం చేశారు. 'నేను అసలు మంచిదాన్ని కాదు.. నా జోలికి ఎవరూ రావొద్దు' అంటూ హెచ్చరించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని మరచిపోయే విధంగా నేతలు పనిచేస్తున్నారంటూ ఆమె వ్యాఖ్యానించారు.


పార్టీలో కోవర్టులున్నారని చెబితే వారిని కంట్రోల్ చేయకుండా తన మీద పడి ఏడుస్తారెందుకంటూ కవిత ప్రశ్నించారు. కోవర్టులను కంట్రోల్ చేయకపోవటం ఎవరి తప్పని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మారిస్తే.. బీఆర్ఎస్ తరపున ఎందుకు ఆందోళనలు చేయలేదన్నారు. దానికి భిన్నంగా రేవంత్, అదానీ ఇద్దరు దోస్తులంటూ టీషర్టులు వేసుకుని ధర్నాలు చేశారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంతోపాటు ఇతర సాగునీటి పారుదల ప్రాజెక్టులపై తెలంగాణ జాగృతి, వికాస సమితి మాత్రమే మాట్లాడున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి అంశాలపై బీఆర్ఎస్ తరపున నేతలు ఎందుకు పోట్లాడటం లేదని ప్రశ్నించారు.

పార్టీ నుంచి తనను ఎవరూ బయటకు పంపలేరంటూ కవిత ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ నేతలతో మాట్లాడాననేది శుద్ధ అబద్ధమని కొట్టిపారేశారు. తెలంగాణ కోసం 2013లో ఒక్కసారి మాత్రమే ఆ పార్టీ అధిష్టానంతో మాట్లాడానని తెలిపారు. అయినా కాంగ్రెస్ అనేది మునిగిపోయే నావంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ సీరియస్‌గా ఉండి, కరెక్టుగా పని చేస్తే బీజేపీ గెలిచేదే కాదని అన్నారు. 'ఎవరు అవునన్నా కాదన్నా నా పార్టీ బీఆర్ఎస్.. నా నాయకుడు కేసీఆర్' అని స్పష్టం చేశారు. పార్టీలో కేసీఆర్ మాత్రమే నాయకుడంటూ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు ఇచ్చే మర్యాద, ప్రొటోకాల్ ఆయనకు ఇస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న నాయకుల్లో చాలా మంది బీఆర్ఎస్ నుంచి (కేటీఆర్ గ్రూపు) వెళ్లిన వారు కాదా? అని ప్రశ్నించారు. దామోదరరావు, గండ్ర మోహనరావు ఎవరికి దగ్గరో మీకు తెలుసా? అంటూ నిలదీశారు. తనను పార్టీ నుంచి దూరం చేస్తే ఎవరికి లబ్ధి జరుగుతుందో వారికే (కేటీఆర్ గ్రూపు) తెలుసునని అన్నారు. అందుకే కేసీఆర్‌ను, తనను విడదీసేందుకు కుట్రలు పన్నుతున్నారని వాపోయారు.

రాష్ట్రంలో బీజేపీని కట్టడి చేయకుండా బీఆర్ఎస్‌ను గంపగుత్తగా ఆ పార్టీకి అప్పగించేందుకు ప్రయత్నం జరుగుతోందని కవిత ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. తమ పార్టీలోని కొందరు సీనియర్ నేతలు కాంగ్రెస్, బీజేపీ నాయకులతో సఖ్యతగా ఉంటున్నారని ఆరోపించారు. అయితే తాను మాత్రం బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా అడ్డుకున్నానని తెలిపారు. లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో తాను ఆరు నెలలు కాదు.. ఏడాది జైల్లో ఉంటానని కేసీఆర్‌కు చెప్పానని వివరించారు. ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డానని చెప్పారు. 'నన్ను ఏమీ చేయలేక నీపై కేసులు బనాయిస్తున్నారు, రాజీనామా చేయాల్సిన అవసరం లేదు' అంటూ కేసీఆర్ తనతో చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆయన లాగా మొండిదాన్ననీ, లక్ష్యాన్ని సాధించే వరకు పోరాటం చేస్తానని చెప్పారు. తన లక్ష్యమైన సామాజిక తెలంగాణ కోసం కషి చేస్తానని తెలిపారు.

సింగరేణి సంస్థను అమ్మేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రలు పన్నుతోందని కవిత ఆరోపించారు. మరోవైపు కొద్ది నెలల క్రితం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారనీ, ఆ తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందని చెప్పారు. ఇలాంటి వాస్తవాలను పక్కనబెట్టి తెలంగాణ ప్రాజెక్టులకు తానెప్పుడూ వ్యతిరేకంగా పని చేయ లేదంటూ చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ.. ఎన్డీయేలో భాగస్వామిగా మారిన తర్వాత తెలంగాణపై కుట్రలు మరింతగా పెరిగా యని ఆవేదన వ్యక్తం చేశారు. 200 టీఎమ్‌సీల నీళ్లను ఏపీకి అదనంగా తరలించేందుకే బనకచర్లను తెరపైకి తెచ్చారంటూ వాపోయారు. ఆ ప్రాజెక్టును వ్యతిరేకించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ కలిసి తెలంగాణపై కుట్రలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. తనకు నీతులు చెబుతున్న బీఆర్ఎస్ నేతలు ముందుగా బనకచర్లపై కార్యాచరణ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటినీ వదిలిపెట్టి, కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేయటం తగదని కేటీఆర్ బృందానికి కవిత హితవు పలికారు.

# సివిల్స్ ర్యాంకర్ ను అభినందించిన సజ్జనార్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఘనంగా సత్కరించారు. గురువారం హైదరాబాద్ లోని బస్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. సాయి శివాని తన తల్లిదండ్రులు రాజు, రజితతో కలిసి సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సాయి శివాని చిన్న వయసులోనే సివిల్స్‌లో గొప్ప ర్యాంకు సాధించి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నేటి డిజిటల్ యుగంలో చాలా మంది యువత స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియాతో సమయం వృథా చేసుకుంటుంటే, సాయి శివాని స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో విధి నిర్వహణలో కూడా ఇదే అంకితభావంతో పనిచేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పెంచండి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించేందుకు డిమాండ్‌కు తగినట్టు నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. గురువారంనాడాయన బొగ్గుశాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్‌దత్‌తో కలిసి ఢిల్లీ నుంచి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పని సంస్కృతిలో మార్పుల కోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ఉత్పత్తి ఖర్చు తగ్గింపుపై సింగరేణి, బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఆచరణాత్మక సూచనలను చేస్తుందన్నారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంస్థ కార్యకలాపాలను వివరించారు. డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణరావు, కే వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్డీఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో తెలంగాణ నెంబర్ వన్




కరీంనగర్ :అమృత్ తెలంగాణ: 'వరిసాగులో దేశ చరిత్రలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచింది. ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహిస్తూ.. వాటికి సంబంధించిన డబ్బులను ఎప్పటికప్పుడూ రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే ఇస్తాం. అనర్హులకు ఇచ్చినట్టు తేలితే అధికారులపై చర్యలు తీసుకుంటాం' అని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో గురువారం ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ యాసంగి సీజన్‌లో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, 28 మే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ.13 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు రూ.2,782 కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలోకంటే నాలుగు రెట్లు అధికంగా చెల్లింపులు చేశామని వివరించారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలని, ఎరువులు, విత్తనాల కొరత రాకుండా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు.. పకడ్బందీగా భూ భారతి

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవని మంత్రి ఉత్తమ్ హెచ్చరించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కలెక్టర్లను ఆదేశించారు. భూభారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టమూ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని, భూమికి భూదార్ కార్డు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రాజెక్టుల డీ-సిల్టేషన్ ప్రక్రియను ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యాన్ని తిరిగి తీసుకొస్తామని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, విజయ రమణారావు, ఠాకూర్ మక్కాన్ సింగ్, డాక్టర్ సంజరు కుమార్, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, చిన్నమైలు అంజిరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్‌కు పలు కీలక కమిటీలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)కి అధిష్టానం పలు కమిటీలను ప్రకటించింది. ఈమేరకు గురువారం ఏఐసీసీ ప్రకటించింది. రాజకీయ వ్యవహారాల కమిటీలో మీనాక్షి నటరాజన్, ఎం. మహేశ్ కుమార్‌గౌడ్, రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా, చల్లా వంశీచంద్‌రెడ్డి, రేణుకాచౌదరి, బలరాం నాయక్, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, షబ్బీర్ అలీ, అజహరుద్దీన్, ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్, బీర్ల ఐలయ్య, పి.సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, జెట్టి కుసుమకుమార్, ఈరవత్రి అనిల్‌తోపాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఏఐసీసీ కార్యదర్శు లు, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, అనుబంధ సంఘాల చైర్మెన్లు, ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రులు ఉంటారు. టీపీసీసీ డిలిమిటేషన్ కమిటీలో చల్లా వంశీచంద్‌రెడ్డి, గద్వాల విజయలక్ష్మి, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పవన్ మల్లాడి, డి.వెంకన్న, టీపీసీసీ క్రమశిక్షణ చర్యల కమిటీలో ఎంపీ మల్లు రవి, శ్యామ్ మోహన్, ఎం నిరంజన్‌రెడ్డి, బి కమలాకర్‌రావు, జాఫర్ జావిద్, జీవి రామకృష్ణ, 15 మంది నేతలతో టీపీసీసీ సలహా కమిటీని, 16 మంది తో సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీని ఏఐసీసీ ప్రకటించింది.

# తొలిబడి అమ్మ ఒడి.. మలి బడి అంగన్వాడీ బడి




కొత్తగూడెం :అమృత్ తెలంగాణ: తొలి బడి అమ్మఒడి.. మలి బడి అంగన్వాడీ బడి.. అని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ ఎంపీ పోలిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటీడీఏ పీఓ రాహుల్‌తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా మూడు జిల్లాల్లో 50,269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల అనారోగ్యాలకు, పౌష్టికాహార లోపానికి గురవుతున్నారని తెలిపారు. దాంతో 14 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్‌తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందిస్తామన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కీలు ఉంటాయని, రోజుకు ఒక చిక్కి తినడం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైంలో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి, శక్తిని పెంపొందే విధంగా పని చేస్తాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలన్నింటినీ ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చామని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందిస్తామని అన్నారు. ప్రయివేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రులు డబ్బులు వృథా చేసుకోవద్దన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాల సమీక్షలో..
# కలెక్టర్లపై మంత్రి 'పొంగులేటి' ఆగ్రహం




వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ సుబేదారి :అమృత్ తెలంగాణ: హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో గురువారం ధాన్యం సేకరణ, వానాకాలం సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షించారు. కాగా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులకు ఎవరికీ నేటికీ ప్రొసీడింగ్స్ జారీ చేయకపోవడం పట్ల జిల్లా కలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు సాయంత్రం 6గంటలలోపు అర్హులుగా తేల్చిన లబ్దిదారు లకు ప్రొసీడింగ్స్‌ను జారీ చేయాలని ఆదేశించారు. ధర్మసాగర్ మండలంలో 600 చదరపు అడుగుల మేరకు ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు చెల్లింపులు చేయకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశాలిచ్చినా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇది మంచి పద్ధతి కాదని, పద్ధతి మార్చు కోవాలని హెచ్చరించారు.

# జీజాబాయి లాంటి మాతృమూర్తులు తయారవ్వాలి

## విశ్వ మాంగళ్య సభ దక్షిణ భారత ఇంచార్జి గాయత్రి







సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నిర్మల్ జిల్లా బైంసా మే 29 అమృత్ తెలంగాణ నేటి ఆధునిక భారతంలో జీజాబాయి లా మాతృమూర్తులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని విశ్వ మాంగళ్య సభ దక్షిణ భారత ఇంచార్జి గాయత్రి లోమ్టే అన్నారు. గురువారం ఆమె బైంసాకు వచ్చిన సందర్భంగా మాట్లాడారు. విశ్వ మాంగల్య సభ ఆధ్వర్యంలో మహిళలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాతృత్వ భావనను చైతన్యం కలిగించేందుకే మాతృ నిర్మాణ కార్యం ప్రారంభించడం జరిగిందన్నారు. సభా ఆధ్వర్యంలో మహిళలకు ధ్యానం, ప్రాణాయామం, యోగ, శ్లోకాలు, నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందులో అనేక విభాగాలు ఉన్నాయని, ఈ విభాగాలతో మహిళల్లో దేశభక్తిని పెంపొందింప చేయడం , విద్యార్థి దశ నుంచే బాలికలకు మాతృత్వం పై సంపూర్ణ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. జీజాబాయి, ఝాన్సీ రాణి, ఆహల్య బాయి హొల్కర్, పూలే సావిత్రిబాయి లాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేణి, బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, మాజీ కౌన్సిలర్లు సువర్ణ పోశెట్టి, గౌతం పింగ్లే, సాహెబ్ రావ్, నాయకులు కాసరోళ్ల ప్రవీణ్, అనిల్ రఘువీర్ తదితరులు ఉన్నారు.

# ఎల్ వో సి అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి



వైద్యం పొందుతున్న బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.5454/CMRF-LOC/2025, Dated:27-05-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SMT DANASARI ANASUYA SEETHAKKA, Hon'ble MINISTER FOR PR&RD, RWS, WOMEN & CHILD WELFARE, dt.:26-05-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of MUDDAM PRABHAKAR, S/O BHOJANNA, 2-108,ANDHAKUR,KUNTALA,NIRMAL, MULUG to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo fixation .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SMT DANASARI ANASUYA SEETHAKKA,
Hon'ble MINISTER FOR PR&RD, RWS, WOMEN & CHILD WELFARE

Copy to:
MUDDAM PRABHAKAR,
S/O BHOJANNA,
2-108,ANDHAKUR,KUNTALA,NIRMAL, MULUG

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా కుంటాల మే 29 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని అందకూర్ గ్రామానికి చెందిన ముద్దం ప్రభాకర్ కు ఆరోగ్యం అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు వైద్యం పొందుతున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరఫునుండి సుమారు 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి కాపీని మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఎల్ఓసి కాపీని మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి కి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో కుంటాల మండల మాజీ జెడ్పిటిసి బుచ్చన్న, అందకూర్ మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ సాయి, ముద్దం నవీన్, ముద్దం భోజన్న, పాల్గొన్నారు

# బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అజయ్



సమావేశంలో పాల్గొన్న అజయ్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అధ్యక్షతనా జరిగిన సమావేశంలో పాల్గొన్న దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి తోట అజయ్ కుమార్ రాబోవు రోజులలో చేసే కార్యక్రమాల గురించి ఈ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జాతీయ నాయకులు కుమార్ వేముల అశోక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా లబ్ధిదారుల జాబితా పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన యువతను ఎంపిక చేసి, వారిని తగిన శిక్షణా కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి శాఖ కూడా పరస్పర సమన్వయంతో పని చేసి ఈ పథకం ప్రయోజనాలు అర్హులకూ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున శాఖల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈఓ గోవింద్, సంక్షేమ శాఖల అధికారులు శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎల్ డి ఎం రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నల చోరీ కేసులో ఇద్దరి రిమాండ్....

## చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ఎస్ ఐ సాయికిరణ్, ఎస్సైని పోలీసులను అభినందించిన డి.ఎస్.పి సీఐ... ఊపిరి పీల్చుకున్న బాధితుడు.

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 29 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోగల పోలీస్ స్టేషన్లో గురువారం మీడియా సమావేశంలో డి.ఎస్.పి ఉపేందర్ రెడ్డి, విలేకర్లతా ప్రెస్మీట్లో మాట్లాడుతూ ఏప్రిల్ 23న కల్లూరు కు చెందిన ఏజెంట్ శ్రీనివాస్ మొక్కజొన్నలు దాదాపు 325 కుంటల్లా మొక్కజొన్నలను నిందితులు సంతోష్, అబ్దుల్ రజాక్, లు లారీ నంబర్ ప్లేట్ ను మార్చి చోరీకి పాల్పడ్డారు మొక్కజొన్నలను కామారెడ్డి లోని స్నేహ చికెన్ ఫార్మా గోదాంకు 7 లక్షల 48 వేలకు విక్రయించడం జరిగిందని చోరీకి పాల్పడ్డ వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




మొక్క జొన్నలు చోరీ చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీఎస్పీ ఉపేందర్ రెడ్డి

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి జిల్లా పాలనాధికారి రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పాలనాధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని సాయంత్రం 4.00 గంటలకు కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు తో పాటు రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా అదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అన్ని జంక్షన్ లో, కలెక్టరేట్ , తదితర ప్రాంతాలలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, %తీసశీ% వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జి ఎచ్ ఎం సి కార్యాలయంలి ముందు ధర్నా వేసిన కాసం లివెంకటేశ్వర్లు






అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : జిహెచ్ఎంసి జోనల్ చార్మినార్ సర్కిల్ కార్యాలయం ముందు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని మరియు అవినీతిని అరికట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది.

# మహిళల భద్రతయే..మా మొదటి ప్రాధాన్యత.

## విద్యార్థినిలు భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ గారి ఆదేశాలతో ఈ రోజు నారాయణ స్కూల్ లో పోక్సొ చట్టాల మీద , చైల్డ్ మ్యారేజ్, జువెనైల్ చట్టాలమీద గంజా గస్తి ప్రోగ్రామ్ గురించి టీచర్స్ కి అవగాహన కల్పించి , వాళ్ళు పిల్లలకు అవగాహన కల్పించే విధంగా షి టీం ఎస్ఐ నర్సయ్య అవాగాహన కల్పించడం జరిగింది.నిర్మల్ లో గంజా పూర్తిగా రూపుమపడానికి ప్రతి ఒక్క టీచర్ తమవంతు సహకారం చేస్తూ సమాచారం ఉన్న లేదా తమ వద్ద చదువుకునే పిల్లల నడవిడక అనుమానాస్పదంగా ఉంటే వెంటనే 8712659599 అనే నంబర్ కి సమాచారం అందించగలరని అని తెల్పినారు. ఇట్టి కార్యక్రమంలో నర్సయ్య ఎస్ఐ, షి టీం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సుమారు 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 325 క్వింటాళ్ల మక్కలను చోరీ చేసిన నిందితుల అరెస్ట్....

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో చాకచక్యంగా కేసుని ఛేదించిన పోలీసులు.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : 325 క్వింటాళ్ల మక్కల (మొక్కజొన్న) తో కూడిన లోడును గత నెల 23వ తేదీన దొంగతనం చేసి, విక్రయించిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి, రిమాండ్కు తరలించిన ఘటన నర్సాపూర్(జి) పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. కల్లూరు గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన 325 క్వింటాళ్ల మక్కలను గత నెల ఏప్రిల్ 23వ తేదీన ఒక వ్యక్తి లారీలో లోడ్ చేసి తీసుకెళ్తానంటూ, మోసగించి, మక్కలను చోరీచేశాడు. చోరీ జరిగిన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు ఈనెల 13వ తేదీన నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన నర్సాపూర్ పోలీసులు. వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేసి జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాలతో ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేసి విచారణ చేపట్టటం జరిగింది. విచారనాలో రాజీవ్ నగర్ తాండకు చెందిన బాదావత్ సంతోష్, కంటేశ్వర్కు చెందిన అబ్దుల్ రజాక్ అనే ఇద్దరు నిందితులైన లారీ డ్రైవర్లు 325 క్వింటాళ్ల మక్కల లోడును కామారెడ్డి సమీపంలో ఉన్న స్నేహా చికెన్ ఫార్మ్ గోదాంకు పివి ఏజెన్సీ ద్వారా విక్రయించి, రూ.7,48,000 సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానం తో

గురువారం బైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి, అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. విచారణలో తామే 325 క్వింటాళ్ల మక్కలను దొంగతనం చేసి, విక్రయించినట్లు నిందితులు అంగీకరించారు. పోలీస్ లు నేరస్థుల నుంచి రెండు (2) లారీలు మరియూ మూడు (3) మొబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకోవడం జరిగింది.

ఈ ఘటనలో మరి కొంతమంది ఇతరుల పాత్ర ఉన్నట్లు గుర్తించామని, వారిని కూడా విచారించి అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. కేసును చాకచక్యంగా పరిశోధించిన నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, ఎస్సై సాయి కిరణ్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ గారు అభినందించారు. ఈ పత్రిక సమావేశం లో జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు

## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

# గోవుల అక్రమ రవాణా పై కఠినంగా వ్యవహరించాలి.

**గోవుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులో 07. చెక్ పోస్టులు ఏర్పాటు**
**గోవుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నియమ నిబంధనలు పాటించాలి,**
**నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది**
**జిల్లా ఎస్పీ డా. జి .జానకి షర్మిల ఐపీఎస్**

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఈ రోజు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలోనీ సోన్ మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా వద్ద గల చెక్ పోస్టు ను మరియు కొండాపూర్ సెంట్ థామస్ స్కూల్ వద్ద గల చెక్ పోస్టు లను ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. పోస్ట్ లో గల సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో 07 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా గోవుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. గోవులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే గోవుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లా ముఖ్య కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ ప్రత్యేకంగా పరిశీలన చేస్తుంటారని తెలియజేసారు.అదేవిధంగా




మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు జప్తు చేస్తామన్నారు.

# ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్ట్ - ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సిఐ బి సునీల్ కుమార్.

**బాధితురాలు వద్ద దాదాపు ఏడు లక్షలు వసూలు.**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు,**
**ఫేక్ ఐడి కార్డ్, ఫేక్ జాబ్ లెటర్ బాధితులకు అందించిన నిందితుడు.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్- ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఫేక్ జాబ్ ఐడి కార్డులను ఫేక్ లెటర్ లను తయారుచేసి బాధితులను మోసం చేసి వారి వద్ద నుండి ఏడు లక్షల ఐదువేల రూపాయలను వసూలు చేసిన నిందితుడు హైదరాబాద్ అల్కాపురి కాలనీకి చెందిన వినయ్ కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, ఈరోజు అరెస్టు చేశామని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్. బాధితుడు గంగాధర్ ఫిర్యాదుతో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా వినయ్ కుమార్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. విచారణలో వినయ్ తో పాటు రమేష్ అనే వ్యక్తి కూడా నేరం చేసినట్లు తెలిసిందని అతనిపై కూడా కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం




చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికే మాటలు చెప్పే వారి మాయమాటలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రంగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# పార్టీజెండా మోసిన వారికి ప్రాధాన్యత

ముధోల్: అమృత్ తెలంగాణ: మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి, జెండా మోసిన కార్యకర్తలకి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో జీఎం పంక్షన్ హాల్లో గురువారం ముధోల్, బాసర, తానూర్, మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి పదవులు వస్తాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ వచ్చినప్పుడు నుండి పార్టీలో మొదటి నుండి ఉన్న వారికే పార్టీ పదవుల్లో, నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ సమావేశం తేదీ ముందే ప్రకటించినప్పటికీ, కొంతమంది వాయిదా కోసం ప్రయత్నించిటం సరికాదని అన్నారు. ముందుగా ప్రకటించిన ప్రకారమే ఈ సమావేశం పార్టీ ఆదేశానుసారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముధోల్ తానూర్, బాసర మండలాల బ్లాక్, కాంగ్రెస్ కమిటీ, మండల అధ్యక్షులు, కోసం కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు పదవులకోసం ఎంపిక చేసిన పేర్లను సీల్డ్ కవర్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దలకు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తుందన్నారు. సన్న బియ్యం మహిళలకు బస్సు ఫ్రీ, తదితర పథకాలను



అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ,బాసర ,తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మమ్మాయి రమేష్, మురళి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే , నాయకులు ప్రేంనాద్ రేడ్డి, కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, చంద్రకాంత్ యాదవ్, అజీజ్,దిగంబర్, నజీబ్, రాంనాద్, నగేష్, ఆయా మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముధోల్ ఎస్ఐగా బిట్ల పెర్సిస్..

ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ ఎస్ఐగా బిట్ల పెర్సిస్ గురువారం ఉధ్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సంజీవ్ నిర్మల్ టౌన్ పోలిస్ స్టేషన్ కు బదిలీ పై వేళ్ళారు. నిర్మల్ జిల్లా షీంటీ, భరోసా కేంద్ర ఎస్ఐగా పనిచేసిన బిట్ల పెర్సిస్ ముధోల్ కు బదిలీ పై వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ తెలిపారు.



# హర్ష టొయోటా కార్ షోరూం ప్రారంభం..

భువనగిరి:అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలోని స్థానిక తెలంగాణా హెూటల్ వద్ద టోయట హర్ష కార్ ప్రవేట్ లిమిటెడ్ షోరూంను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పట్టణంలో టోయట లాంటి పెద్ద పెద్ద షోరూంలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. టోయట కార్ ఉన్నా వారు ఎలాంటి సర్వీసింగ్ అయినా తరుచుగా హైదరాబాద్ వెళ్లే వారు ఇప్పుడు అలాంటి అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం షోరూం టీ కే ఎం ఎఫ్



ఆర్ అవతార్ సింగ్, సేల్స్ విపి ప్రశాంత్, . విజిఎం బాల కృష్ణ రెడ్డి, స్వామి, సర్వీస్ మేనేజర్ రాంబాబు, అడ్మిన్ సతీష్, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. బాబు రావు. బిస్కోంట్ల సత్య నారాయణ, తాడూరి నర్సింహా. కృష్ణ యాదవ్. చిన్నం శ్రీను పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

భువనగిరి.అమృత్ తెలంగాణ: బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుండి జరిపే ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం లో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు.ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన,సుశిక్షితులైన ఉపాధ్యాయులు , మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం మరియు కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు.జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు. బడి బాటలో భాగంగా నిర్వహించే అన్ని రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.

జూన్ 7 నుండి 10 వరకు ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, బడి బయటి పిల్లల గుర్తింపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,నమోదు పత్రాల పంపిణీ.

11. పాఠశాలకు సంబంధించిన అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చిండం.
12. స్వాగత దినోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం, తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం



13. సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ
16. ఎఫ్.ఎల్.ఎన్.రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం
17. ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్సవం, బాలికా విద్యా దినోత్సవం
18. వన మహోత్సవం మరియు డిజిటల్ విద్యా బోధన దినోత్సవం
19. ఆట పాటల దినోత్సవం

పై కార్యక్రమాలను జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య, వసంత కుమారి, సీఎంఓ పెసరు లింగారెడ్డి లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి..

భువనగిరి :అమృత్ తెలంగాణ: విత్తనాల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలను అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు అందితే కఠిన చర్యలు తప్పవని భువనగిరి మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని ప్రయివేటు, టిఎస్పిఎస్సి ఎరువులు, విత్తనాల షాపులను తనిఖీ చేసి మాట్లాడారు. విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని నిషేధిత విత్తనాలను గాని ఎరువులు పురుగుమందులు గాని అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం, ఎరువుల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, రైతులు రైతులకు నాణ్యమైన విత్తనాలను



ఎరువులను పురుగుమందులను అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు పచ్చి రొట్టె విత్తనాలైనా జీలుగా,జనుము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భువనగిరి నందు 50 క్వింటాల్లో జీలుగా , ఐదు క్వింటాల జనుము 50% సబ్సిడీ మీద పంపిణీ చేయడం జరుగుతుందనారు. రైతులు తమ యొక్క ఆధార్ , పటదారి పాసుబుక్కు తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలను కొనుగోలు చేయగలరు జిల్లా తనిఖీ అధికారులుగా ఏడిఏ నీలిమ , బీబీనగర్ వ్యవసాయ అధికారి పద్మ, తనిఖీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి సంజాయిషీ నోటీసులు జారీ..!

రాయికల్: అమృత్ తెలంగాణ:సమయపాలన పాటించని వైద్య సిబ్బంది రాయికల్ లో ప్రజల ఇబ్బందులు శీర్షికన గురువారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె.ప్రమోద్ స్పందించారు. గురువారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనంపై వైద్యులకు సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు, సమయపాలనలో నిర్లక్ష్యం వహిస్తే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ తెలిపారు. గతంతో పోల్చుకుంటే రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గిన విషయంపై నవతెలంగాణ వివరణ కోరగా సమీక్ష సమావేశం నిర్వహించి వచ్చే నెలలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటామని, ఆస్పత్రిలో సానిటేషన్, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం వల్ల గర్భిణీలు డెలివరీ సమయంలోఅడ్మిట్ కావడంలేదని వైద్యులు



సూచించినట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ తెలిపారు.

# ఉపాధి కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి..

భువనగిరి .అమృత్ తెలంగాణ: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, చట్ట పరిరక్షణ కోసం రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ధర్నాను జయప్రదం చేయాలని కూలీలతో కలిసి కరపత్రమును ఆవిష్కరించి, మాట్లాడారు. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాల కోసం, రోజు



కూలీ ఆరువందల కోసం, చట్టంలో ఉన్న హామీలు అన్ని అమలు చేయాలని, వేతనాలు వారం వారం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపు అనగా 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి చట్టాన్ని పరిరక్షించుకోవాలని అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కళ్లెం లక్ష్మీనరసయ్య, వ్యవసాయ కూలీలు బోడ అంజయ్య, గంటెపాక బాలయ్య, పసునాది కిష్టయ్య, బోడ ఉపేంద్ర, గంటపాక అంజమ్మ, పసనాది లక్ష్మి, చిట్యాల యాదమ్మ, పసనాది లావణ్య, సురపంగా రేణుక, వడ్డే ఆగమ్మ, గడ్డం జయమ్మ, పసునాది మనమ్మ, పల్లపు లక్ష్మి, కళ్లెం సోలేమాన్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి :అమృత్ తెలంగాణ: రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన ఎలువాక రాజేశ్వరి (60) ఇటీవల అనారోగ్యం పాలై చికిత్స పొంది మృతి చెందగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ మృతురాలు రాజేశ్వరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి రాజేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు మైదం జయన్న, ఏలువాక బుచ్చయ్య, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, ఎలువాక దిలీప్ తదితరులు ఉన్నారు.

# కొండ రెడ్ల సమగ్రాభివృద్ధికి కృషి: ఐటీడీఏ పీఓ రాహుల్

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు తప్పనిసరిగా మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలం తిరుమల కుంట, పాతరెడ్డిగూడెం, గోగులపుడి గ్రామాల్లోని కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని,సొంత స్థలము ఉన్న కొండ రెడ్ల కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని,ఈనెల 31 వరకు సర్వే ఉంటుందని,వారంరోజుల్లో ప్రతి ఒక్క కొండ రెడ్ల కుటుంబాలకు మంజూరి పత్రాలు ఇచ్చి మూడు నెలల్లో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందేలా చూస్తామని, పోడు పట్టాలు ఉన్న కొండ రెడ్ల గిరిజన రైతులకు ఇందిరా గిరి జల వికాసం పథకం ద్వారా బోరు మోటారు డ్రిప్ ఇరిగేషన్ కనెక్షన్లు ఇప్పించి ఆయిల్ ఫాం, వెదురు,మునగ పెంపకం చేపడతామని, అంతర్ పంటలుగా పండ్లు కూరగాయలు మరియు ఇతర ఆకు కూరలకు సంబంధించిన పంటలు వేసుకోవచ్చని అన్నారు.కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని,డిగ్రీ,బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా లాప్టాప్ అందిస్తామని అన్నారు.మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధన లక్ష్మి కి త్వరలో నాడు లాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగులైన కొండ రెడ్ల యువతీ యువకులకు వారే సొంతంగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మహిళలకు కుట్టు శిక్షణలు, యువకులకు సెల్ఫోన్ రిపేర్లు, ఆడియో వీడియో శిక్షణలు యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా ఇప్పిస్తామని, ఎప్పుడైనా జాబ్ మేళాలు నిర్వహించి తప్పనిసరిగా కొండ రెడ్ల గ్రామాలలో తెలిసే విధంగా చర్యలు చేపడతామని నిరుద్యోగులైన యువతి, యువకులు తప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. తిరుమల కుంట గ్రామములో మంచినీటి సమస్య మరియు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏ ఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని



అన్నారు. చివరిగా గుబ్బల మంగమ్మ దేవాలయాన్ని సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, అశ్వారావుపేట ఎంపీడీవో ప్రవీణ్,జే.డీ.ఎం హరికృష్ణ,హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ కార్యదర్శి కార్తీక్, పాతరెడ్డిగూడెం, వినాయకపురం పంచాయతీ కార్యదర్శి సందీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూచూరులో ప్రారంభమైన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం



నవాబుపేట :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని కూచూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో బుధవారం దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ సీతారాములు, శివపార్వతులు,కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, పోచమ్మ, పోతురాజు,నాగదేవతలు, నాభిశిల (బొడ్రాయి) విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలు, గ్రామస్తుల జయ జయ నాదాల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కార్యక్రమ నిర్వాహకులు గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించగా,అందులో వేద పండితులు దేవతా విగ్రహాలకు గురువందనం,గణపతి పూజ, గోపూజ పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశ, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, సర్వతోభద్రల మండలం, నవగ్రహ, వాస్తు, క్షేత్ర, పాలక, యోగినీ మండల ఆరాధన, ఆవాహిత దేవత పూజలు, ఆవాహిత దేవత హోమాలు, జలాధి వాస కార్యక్రమాలు, చతుర్వేద పారాయణం, మహా మంగళహారతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. వర్షం జోరుగా కురుస్తున్న లెక్కచేయకుండా వందలాదిమంది భక్తులు పూజా కార్యక్రమాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు కార్యక్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధుమిత్రులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. గ్రామంలోని ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కలకలలాడు తున్నది. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

# ధాన్యం తరలించిన మూడు రోజులలో రైతుల ఖాతాలలో నగదును జమ అవుతుంది

తొగుట :అమృత్ తెలంగాణ: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధి కారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడి షనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. బుధ వారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామ సమీపం లో ఉన్న ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ పరి శీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులెవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం చిట్టచివరి గింజ వర కు కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొను గోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధి కారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచిం చారు. ధాన్యం సేకరించి మిల్లర్లకు తరలించిన రెండు, మూడు రోజులలో రైతుల ఖాతాలలో నగ దును జమ అవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులందరు ధాన్యం పై టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేసి ధాన్యం తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హార్వె స్టింగ్ చేయని వరి పంటను సాధ్యమైనంత వరకు రైతులు త్వరగా హార్వెస్టింగ్ చేసి కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చే ఏర్పాటు చేసుకోవాలన్నారు. రానున్న మూడు, నాలుగు రోజులలో



భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతులందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపి ఎం కరుణాకర్, తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి మోహన్, ఏపీ ఎం శ్రీనివాస్, ఏపీవో నరసింహారెడ్డి, ఏఈఓ నాగా ర్జున, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుంటలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

నవాబు పేట :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ఆద్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రవిందర్ రెడ్డి నీలకంఠ రాజశేఖర్ రాము తదితరులు పాల్గొన్నారు





# ఇంటర్ పోల్ అధికారి సోనాల్ మెరుపులే మెరుపులు



కొంత గ్యాప్ తర్వాత నాగార్జున 'ది ఘోస్ట్' చిత్రంతో కంబ్యాక్ అవుతోంది సోనాల్ చౌహాన్. ఈ సినిమా విజయంపై సోనాల్ చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రస్తుతం కింగ్ తో కలిసి ఘోస్ట్ ప్రచారంలోనూ బిజి బిజీగా ఉంది. నాగార్జున – సోనాల్ చౌహాన్ కాంబినేషన్ లో యాక్షన్ ఎంటర్ టైనర్ ది ఘోస్ట్ అక్టోబర్ 5 న దసరా సందర్భంగా సినిమా హాళ్లలో విడుదలవుతోంది. విడుదల దగ్గర పడుతుండగా టీమ్ ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేస్తోంది. తాజాగా తమిళ వెర్షన్ ప్రమోషన్స్ కోసం కింగ్ నాగార్జునతో కలిసి సోనాల్ చెన్నైకి వెళ్లింది. సోనాల్ స్వయంగా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్లైట్ నుండి నాగార్జునతో ఉన్న ఫోటోలను షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలకు 'వణక్కం చెన్నై' అని క్యాప్షన్ ఇచ్చారు. రెండ్రోజుల క్రితమే నాగార్జున సోనాల్ చౌహాన్ ద ఘోస్ట్ టీమ్ ఈ సినిమా ట్రైలర్ విడుదలకు చెన్నైకి వెళ్లారు. సోనాల్ లేటెస్ట్ ఫోటోషూట్ అంతే వైరల్ గా మారింది. చెన్నైలో జరిగిన ప్రమోషన్ ఈవెంట్ లో సోనాల్ వెండితో డిజైన్ చేసిన ధగధగల గౌనులో మైండ్బ్లోయింగ్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచింది. స్ట్రాప్ లెస్ సిల్వర్ సీక్విన్ డ్రెస్ లో థై స్లిట్ ఎలివేషన్ తో మతులు చెడగొట్టింది. సిల్వర్ లైనింగ్స్ %ా%. అంటూ స్టార్స్ ఈమోజీలను సోనాల్ షేర్ చేసింది. ది ఘోస్ట్ అక్టోబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఘోస్ట్ కథాంశం లీక్....!గ్యాంగ్ స్టర్ల నుండి తన సోదరిని మేనకోడలును రక్షించే లక్ష్యంతో నాగార్జున ఎలాంటి సాహసాలు చేసాడన్నదే సినిమా. ఇందులో ఇంటర్ పోల్ అధికారి విక్రమ్ పాత్రలో అతడు కనిపిస్తాడు. సోనాల్ చౌహాన్ మరొక ఇంటర్ పోల్ ఆఫీసర్గా ఈ సాహసోపేతమైన పనిలో ఘోస్ట్ కి సహాయం చేస్తుంది. ది ఘోస్ట్ బాక్సాఫీస్ వద్ద చిరంజీవి 'గాడ్ ఫాదర్'తో పోటీపడుతున్న సంగతి తెలిసిందే.. ది ఘోస్ట్ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ – తమిళంలో విడుదల చేస్తున్నారు. తెలుగు వెర్షన్ విడుదలైన వారం తర్వాత హిందీ వెర్షన్ ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని గుసగుస వినిపిస్తోంది.

# నాలుగు చేతులా సంపాదిస్తున్న కథానాయిక


పరిశ్రమలో ఆల్ రౌండర్ నైపుణ్యంతో దూసుకుపోవడం కొందరికే సాధ్యం. బాలీవుడ్ లో నటిగా నిర్మాతగా రాణించిన కథానాయికల్లో జూహీ చావ్లా- రవీనా టాండన్- అనుష్క శర్మ పేర్లు ప్రముఖంగా వినిపించేవి. తర్వాత పలువురు కథానాయికలు నిర్మాతలుగా ప్రయత్నించినా విఫలమయ్యారు. కానీ నేటితరంలో సక్సెస్ ని ఆస్వాధిస్తున్న యువనాయికగా ఆలియా భట్ పేరు ఈ జాబితాలో చేరింది. నిర్మాత కమ్ ఎంటర్ప్రెన్యూర్ గా హీరోయిన్ గా ఈ యంగ్ బ్యూటీ బిజీ బిజీ. పరిశ్రమలో అగ్ర కథానాయికగా తన హోదాను కొనసాగిస్తోంది. వరుస బ్లాక్ బస్టర్లతో గోల్డెన్ లెగ్ గా వెలిగిపోతోంది. ఈ ఏడాదిలో నాలుగు బ్లాక్ బస్టర్లలో నటించింది. గంగూబాయి కతియావాడి- డార్లింగ్స్ బ్రహ్మాస్త్రలో భాగమైంది. మరోవైపు సోషల్ మీడియాల ద్వారా ఆర్జనలోను దూసుకుపోతోంది. వ్యాపార రంగంలో కూడా ఆలియా రాణిస్తోంది. తను ఇప్పటికే పిల్లల దుస్తుల వ్యాపారంలోకి ప్రవేశించింది. ఇప్పుడు ఆమె కొత్త శ్రేణి ప్రసూతి దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించింది. తాజాగా తన మెటర్నల్ వేర్ గురించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. మునుముందు కొన్ని నెలల్లో మీరు ఎలా కనిపించబోతున్నారో లేదా ఎలా ఫీల్ అవుతారో మీకు తెలియదు. ధరించడానికి సరైన దుస్తులను కనుగొనలేకపోవడంతో ఒత్తిడికి లోనవుతారు అని వ్యాఖ్యను జోడించింది. అలియా భట్ తనకు పిల్లలు ఇంకా



కలగకపోయినా తన కిడ్స్ వేర్ వ్యాపారాన్ని ప్రారంభించింది. ఇప్పుడు రణబీర్ కపూర్ కి భార్యగా గర్భిణిగా ఉంది. జూన్ 2022 లో తాను మదర్ కాబోతున్న విషయాన్ని ప్రకటించింది. ఈ ఆనంద క్షణంలో ఇలా మెటర్నల్ వేర్ వ్యాపారంలోను సత్తా చాటుతోంది. యువతరంలో ఆలియాకు ఉన్న క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు బ్రాండ్లు తన వెంట పడుతున్నాయి.

# ఆఫర్లు లేక అందుకు సై అన్న షాలిని.. విజయ్ రికమెండేషనా?

షాలిని పాండే.. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. విజయ్ దేవరకొండ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'అర్జున్ రెడ్డి' మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన షాలిని పాండే.. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇందులో ప్రీతి పాత్రను అద్భుతంగా పోషించి విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కించుకుంది. తన అమాయకపు చూపులు ఆకట్టుకునే అందం తో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది. ఈ మూవీ తర్వాత విజయ్ దేవరకొండ స్టార్ హీరోగా ఎదిగాడు. అయితే షాలిని కెరీర్ మాత్రం అందుకు భిన్నంగా సాగింది. 'అర్జున్ రెడ్డి' వంటి సూపర్ హిట్ అనంతరం షాలిని పాండే తెలుగుతో పాటు మలయాళం తమిళం హిందీ భాషల్లో నటించింది. కానీ ఎక్కడా స్టార్ హోదా ను అందుకోలేకపోయింది. కనీసం ఒక సూపర్ హిట్ ను కూడా ఖాతాలో వేసుకోలేకపోయింది. దీంతో ఈ అమ్మడి కెరీర్ చాలా స్లో అయిపోయింది. ఆఫర్లు కూడా అంతంత మాత్రంగానే వస్తున్నాయి. టాలీవుడ్ లో అయితే షాలిని వైపే ఎవరూ చూడటం లేదు. పైగా కెరీర్ ప్రారంభంలో బొద్దుగా ఉన్న షాలిని పాండే.. ఇటీవల బక్కచిక్కి జీరో సైజు కి మారింది. అయినా సరే ఆమెకు కలిసొచ్చింది ఏమీ లేదు. ఇక ఇలాంటి తరుణంలో షాలిని పాండే గురించి ఓ క్రేజీ న్యూస్ తెరపైకి వచ్చింది. అదేమిటంటే ఆఫర్లు లేక ఈ భామ తాజాగా ఓ ఐటెం సాంగ్ చేసేందుకు సై అన్నదట. ఇంతకీ షాలిని ఏ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందో తెలుసా.. 'ఖుషి'. విజయ్ దేవరకొండ సమంత జంటగా నటిస్తున్న ప్రేమ కథా చిత్రమిది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ను కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రం



డిసెంబర్ 23న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. అయితే ఈ చిత్రంలో ఓ అదిరిపోయే ఐటమ్ సాంగ్ ను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఆ సాంగ్ కోసం విజయ్ స్వయంగా షాలిని పాండే ను రికమెండ్ చేశాడట.




# తానొకటి తలిస్తే దైవమొకటి తలచింది



'ఉప్పెన' లాంటి బ్లాక్ బస్టర్ చిత్రంతో కథానాయికగా తెరంగేట్రం చేసింది కృతి శెట్టి. ఈ కన్నడ భామకు యువతరంలో అసాధారణ ఫాలోయింగ్ ఏర్పడింది. అదే క్రమంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. కానీ తానొకటి తలిస్తే దైవమొకటి తలచిన చందంగా అయ్యింది. ఉప్పెన తర్వాత ఒక్కటంటే ఒక్క హిట్టు లేదు. ఇప్పటికే పలు సినిమాలు చేసినా వరుస ఫ్లాప్ లను చవిచూసింది. నితిన్ తో మాచర్ల నియోజకవర్గం.. రామ్ తో వారియర్ పెద్ద ఫ్లాపులయ్యాయి. ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి కూడా ఫ్లాప్ ల జాబితాలో నిలవడంతో కృతి తీవ్రంగా నిరాశపడింది. అయినా మూడు ఫ్లాప్ లు వచ్చినా కృతికి ఇప్పటికీ డిమాండ్ ఉంది. కానీ ఇటీవల కృతి సినిమాలకు సైన్ చేయడానికి తొందరపడటం లేదని తెలిసింది. వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నప్పటికీ ఏదో ఒకటి సంతకం చేయడానికి తొందరపడటం లేదు. స్క్రిప్ట్ ను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. కొన్నిటిని ఇప్పటికే సున్నితంగా తిరస్కరించింది. మంచి స్క్రిప్టు.. నటనకు ఆస్కారం ఉన్న పాత్ర లేకపోతే కథానాయికలు ఎంతగా ప్రయత్నించినా వైఫల్యాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే తన పునరాగమన చిత్రంతో హిట్టు కొట్టి మంచి ప్రభావం చూపేలా చూసుకోవాలని కృతి కోరుకుంటోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com